నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
బుధవారం
23,ఏప్రిల్ 2025

## సమయపాలన తప్పనిసరి: కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం–నవభూమి :** ప్రభుత్వ బోధనాసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, వైద్యసిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిని కలెక్టర్ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ భవనం, మాతా శిశు సంరక్షణ బ్లాకు, ఇతర విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రధాన వైద్యులతో మాట్లాడారు. నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బందితో మాట్లాడి వైద్యసేవలపై ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, మానవ వనరుల వివరాలను తెలుసుకున్నారు. క్రిటికల్ కేర్ బ్లాకు పనుల పురోగతిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీసూర్యప్రభను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధనాసుపత్రికి అనుసంధానంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులు మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు వీలుగా సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐసోలేషన్ వార్డును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పలువురు వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.అసంబద్ధ ఎండార్స్‌మెంట్లు ఇవ్వొద్దు.అర్జీల పరిష్కారం విషయంలో కంటెంట్‌లకు సంబంధించి అసంబద్ధ ఎండార్స్ మెంట్లు ఇవ్వడం సరికాదని, బాధ్యతలు సక్రమంగా నిర్వహించినట్టు కాదని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలు ఆమె స్వీకరించారు. అదే సమయంలో జూమ్‌కాన్ఫరెన్స్ ద్వారా అర్జీల పరిష్కార విధానంపై ఆదేశాలు జారీ చేశారు.

## ఉపాధి హామీ పనులు వద్ద కూలీలకు మజ్జిగ అందజేత



**దెందులూరు ఏప్రిల్ 22 నవభూమి :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసే కూలీలకు పనులు వద్ద ఎండ దెబ్బ తగలకుండా పలు సూచనలు సలహాలు ఇస్తూనే వారికి సురక్షితమైన త్రాగునీరు మరియు మజ్జిగను అందిస్తున్నామని చల్ల చింతలపూడి గ్రామపంచాయతీలు వేమన రాము గౌడ్ మండల పార్టీ టిడిపి కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి పంచాయతీ పరిధిలో పని చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు వచ్చే కూలీలకు స్థానిక టిడిపి నేతలు మోదుగుమూడి రాంబాబు, మోదుగుమూడి పండు, తూంపాటి ఆంజనేయులు, పుసులూరి యుగంధర్, యర్రం శెట్టి నాగరాజు,పుసులూరి బోస్ ,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ నర్రావుల సత్యనారాయణ ఉన్నారు.

## నవదంపతులకు "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేత



**ఏలూరు ఏప్రిల్ 22 నవభూమి :**వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం సిబ్బంది ద్వారా "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేశారు. దెందులూరు మండలం, అలుగులగూడెం గ్రామానికి చెందిన దాసే చింతయ్య, రంగమ్మ దంపతుల కుమారుడు ఉదయ భాస్కర్ కు, ఏలూరు జిల్లా ధర్మాజీగూడెంనకు చెందిన జాస్మిన్ రాణితో ఏలూరు పట్టణ పరిధిలోని కంద్రిక గూడెం సెంటర్ లో గల శుభలేఖ కళ్యాణ మండపంలో మంగళవారం వైభవంగా వివాహం జరిగింది. ఆహ్వానితుల పిలుపు మేరకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా "మహేష్ అన్న పెళ్లి కానుక" అందజేయించారు. అలాగే నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. దాసే శ్రీను.తదితరులు ఉన్నారు.

## ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయని చరిత్ర వైసీపీది

### వారు ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు




**అనంతపురం ఏప్రిల్ 22 నవభూమి :**గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ప్రభుత్వం మోగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం రోజున నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన గిఫ్ట్ ఇది అని ఆయన అభిప్రాయపడ్డారు. గత ఆరేళ్లు ఉపాధ్యాయ పోస్టులు ఎప్పటికైనా సాధించాలనే కలతో ఎంతో మంది నిరుద్యోగులు వేచి చూశారని, కానీ నోటిఫికేషన్లు విడుదల కాక నిరాశతో గడిపారన్నారు. ఎంతో మంది కోచింగుల కోసం ఉద్యోగాలు లేక తల్లిదండ్రులకు భారంగా ఉండలేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు వరంలా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తొలి సంతకం 16,346పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఇదే ప్రాంతంలో నిరసనలు, ధర్నాలు చేపట్టామని, కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పైగా వారిపై కేసులు పెట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడు నిరుద్యోగులకు కలల సాకారం చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనిపై హర్షం వ్యక్తం చేయాల్సిందిపోయి వైసీపీ నాయకులు ఇంకా సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నారని దగ్గుపాటి ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నిరుద్యోగుల ఇబ్బందులను నేరుగా చూశారని అప్పటి నుంచే ఒక కచ్చితమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. భవిష్యత్ లో 25లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ పని చేస్తున్నారని ఇప్పటికే రాష్ట్రానికి అనేక పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. భవిష్యత్ లో యువతకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## న్యూఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 22 : నవభూమి :**అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. యుపిఎస్సీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష – 2025 మే 25వతేదీకి షెడ్యూల్ చేయడం జరిగింది. న్యూఢిల్లీలోని యుపిఎస్సీ, ఎంపీ హాల్ లో ఈనెల 23వతేదీన బుధవారం సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు సంబంధించి యుపిఎస్సీ సన్నాహక సమావేశం నిర్వహించనుండగా, అనంతపురం జిల్లా నుంచి ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ హాజరుకానున్నారు. భారతదేశంలోని 77 జిల్లాల నుంచి జిల్లా కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అనంతపురం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం జిల్లాల నుంచి ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

### ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల సేవలను

## పారదర్శకంగా ప్రజలకు అందించాలి

◆ ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 22 : నవభూమి :**ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం ద్వారా అందే వివిధ రకాల సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని, ప్రజల నుండి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవిన్యూ భవనంలో జిల్లాలోని తహసీల్దార్లు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు, విలేజ్ సర్వేయర్లు సంబంధిత అధికారులకు ఐవిఆర్ఎస్ కు సంబంధించి కౌన్సిలింగ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని వారికి జిల్లా కలెక్టర్ దిశ, నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రభుత్వ సర్వీసులు, పథకాలకు సంబంధించి ప్రజల నుండి వారిఅభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్ ద్వారా గత మూడు నెలలుగా సర్వే చేయడం జరుగుతున్నదని, ఐవిఆర్ఎస్ సర్వేలో భూ సర్వే నిమిత్తం రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారా.. ఈ సేవకు సంబంధించి నిర్ణయించిన రుసుము కంటే రైతుల నుండి ఎక్కువ రుసుము వసూలు చేశారా! క్షేత్రస్థాయి పర్యటన చేసి మీరు నిర్ణయాలు తీసుకుంటున్నారా! ఇలాంటి ప్రశ్నలను భూ సమస్యకు సంబంధించి ప్రజలను అడగడం జరుగుతూ ఉంటుందని, అందులో మన




జిల్లాలో కళ్యాణదుర్గం డివిజన్ లో 37 మంది, అనంతపురంలో డివిజన్ 30 మంది, గుంతకల్లు డివిజన్14 మంది విలేజ్ సర్వేయర్లపై నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. ఇలా కొంతమంది ఒక్క విలేజ్ సర్వేపై చాలా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రావడం జరిగిందని తెలిపారు. సివిల్ సప్లై సంబంధించి దాదాపు 17 నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లు రావడం జరిగిందని, ఎవరైతే ఎండియులు కార్డుదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేసిన ఎండియులపై చర్యలు తీసుకోవాలని, అలాగే జాబ్ చార్ట్ ప్రకారం ప్రతి నెల అన్ని ఎండియులలో విచారణలు నిర్వహించాలని, ఐవిఆర్ఎస్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ద్వారా వచ్చినటువంటి ప్రాంతానికి వెళ్లి ఎంక్వైరీ చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను ఆదేశించారు.ఈకేవైసీకి సంబంధించి 1 లక్ష 39 వేల యూనిట్లు పెండింగ్లో ఉన్నాయో వాటిని ఈనెలాఖరునాటికి పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారునితో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగుతున్నదని, కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏఎస్ఓ జగన్మోహన్, తహసీల్దార్ లు, సిఎస్డిటీలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా, టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే

◆ రాష్ట్రానికి దాపురించిన రాహుకేతువులు :కాంగ్రెస్ నేత డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

**అనంతపురం ఏప్రిల్ 22 నవభూమి :**వైకాపా,టిడిపి లు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని, దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.మంగళవారం అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ అర చేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు.రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు,వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసి వెళ్లి పోయింది.అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్ర బాబు ప్రభుత్వం పని తీరు.మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది.పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయి.అప్పుల విషయం లో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది.బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోంది.సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపింది.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు.యువతను నమ్మించి మోసగించడం జరిగింది.తల్లికి వందనం పథకం తల్లికి మోసం పథకంగా తయారయింది.అన్న దాత సుఖీ భవ పథకం అన్న దాత దుఃఖీ భవ పథకం గా తయారయింది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు.ఆడ బిడ్డ నిది అడ్రస్ లేదు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు,50 ఏళ్లకే పెన్షన్ హామీ మరచిపోయింది.వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది.ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను



లేకుండా చేసింది.రాష్ట్ర సచివాలయం విషయం లో డబ్బు దురినియోగం జరుగుతోంది. కేవలం రు 616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారు.కానీ ఆంధ్ర ప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రు1151 కోట్లు ఖర్చు చేశారు.మళ్ళీ రు 4689 కోట్లు అప్పు తెచ్చి నిర్మిస్తున్నారు.2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారు.మళ్ళీ 2025 మే 2 న శంఖు స్థాపన చేయబోతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రం లో వ్యవసాయం పండుగ కావాల న్నా,మహిళలు మహారానులు కావాలన్నా,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారంరావాలన్నా,రాయలసీమకు,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ రావాలన్నా,సంజీవిని లాంటి ప్రత్యేక హోదా రావాలన్నా గ్రాండ్ ఓల్డ్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని తులసి రెడ్డి అన్నారు.ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ చైర్మన్ దాదా గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, జిల్లా ఓ. బి.సి. చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, సేవాదళ్ నాయకులు హరి రాయల్, సీనియర్ నాయకులు కొండారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించండి

**మాడుగుల ఏప్రిల్ 22 నవభూమి :**మాడుగుల : నియోజక వర్గంలో ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి డోలి మోతలు అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అధికారం లోకి వస్తే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గిరిజనులు నమ్మి ఓట్లు వేసారని అన్నారు.పవన్ కల్యాణ్ ఏజెన్సీ పర్యాటన సందర్భంగా వచ్చి వెళ్ళిన తరువాత గిరిజను లకు చెప్పులు పంపిణీ చేయడం పట్ల గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.మీకు ఓట్లు వేసినందుకు మేము చెప్పులెట్టి కొట్టుకోనేందుకు చెప్పులు పంపించారా అని ప్రశ్నించారు.గిరిజన గ్రామాలకు వెంటనే రోడ్లు సౌకర్యం కల్పించి డోలిమోతలు అరికట్టలాని డిమాండ్ చేసారు. శంకరం పంచాయతీలోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన,తాడి వలస , గోప్పూరు, రాయిపాలెం,రాజం పేట,వెలగలపాడు, కోత్తవలస, మామిడిపాలెం,గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడి వలస గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 920 కోట్ల ముప్పై లక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు నమ్మబలికి ఎన్నికల అయ్యి తోమ్మిది నెలలు అవుతున్నా కనీసం పట్టించుకోలేదన్నారు. వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిని స్త్రీలను బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు.పిల్లలు స్కూలుకు వెళ్ళాలన్నా, ముసలి వారు ఆసుపత్రికి వెళ్ళాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గోటివాడ నుండి కొత్తవలస వెలగల పాడు , గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఒక్క గిరిజన గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని పవన్ కల్యాణ్ వాగ్దానం నెరవేర లేదన్నారు. కూటమి ప్రభుత్వ లోని ఎమ్మెల్యే,ఎంపీ లు




స్థానికులు కాకపోవడం ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహన లేకపోవడం వలన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గత సంవత్సరం,కోత్తవలస గెడ్డ దాటలేక 108 వాహనం గెడ్డ దాటలేక అక్కడికక్కడే గిరిజనుడు చనిపోయారని తెలిపారు.తాడి వలస గెడ్డ దాటలేక గర్భిని స్త్రీ గెడ్డలోనె ప్రసవించిందని తెలిపారు.వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వంటి వాహనాల సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు. తాడిపర్తి పంచాయతీ అజయ్ పురం , కోత్తూరు చుట్టూ గెడ్డ రాస గోప్పూరు సిరిపురం చిన పిట్టగెడ్డ కోండవీది పెద గోర్రిగెడ్డ చిన గోర్రిగెడ్డ పసువుల భంద కోనాం పంచాయతీ రేళ్ళల పాలెం చేరుగుబిల్లి మళ్ళీపాడు జూజులపాలెం, బందవీది కోత్తవీది,జయపురం గిరిజన గ్రామాలకు డోలి మోతలు తప్పడం లేదన్నారు. చింతలపూడి పంచాయతీ లోని బోడిగరువు నేరేళ్ళపూడి మదన గరువు గిరిజన గ్రామాలకు ట్రైబల్ డెవలప్మెంట్ అభివృద్ధి నిధులతో రెండు కోట్లు కేటాయించిన కొంత మేరకు పనులు జరిగాయి.ఇవి కూడ అసంపూర్తిగా నిలిచి పోయాయి.గర్సింగి పంచాయతీ లో కించు మండ కు నేటికీ ఎటువంటి రోడ్డు సౌకర్యం లేదు.తరాలు మారినా తాతలు మారిన గిరిజనులు తల రాతలు మాత్రం మారడం లేదన్నారు.అడవిలో జంతువులకు ఉన్న విలువ గిరిజనులకు లేకపోవడం అన్యాయ మన్నారు.మాకు చెప్పులు వద్దు రోడ్లే ముద్దు అని గిరిజనులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.మాడుగుల నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు రోడ్లు సమస్యలపై ద్రుష్టి సారించి రోడ్లు సౌకర్యం కల్పించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదివించండి

◆ మెరుగైన విద్యను పొందండి ◆ మండల పరిషత్ అధ్యక్షులు గంగవరపు లక్ష్మి శ్రీనివాసులు నాయుడు

**మర్రిపాడు, (నవభూమి) :**మండల పరిధిలో ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ మరియు గ్రామస్తుల సహకారంతో ఎంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మర్రిపాడు మండల పరిషత్ అధ్యక్షులు గంగవరపు.లక్ష్మీ ,శ్రీనువాసులు నాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పాఠశాలల ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమనీ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం జరిగిన విద్యార్థుల ప్రతిభా పాటవాల ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో అలరి ంచాయి. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు ఎదిగారని అలాగే పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## టిడిపి కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం ఏప్రిల్ 22 నవభూమి :**టిడిపి కార్యకర్తల క్షేమమే తన ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనారోగ్య కారణాల వల్ల అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుక్కపట్నం మండలం రాసింపల్లి చెందిన వీరభద్ర ,భాస్కర్ నాయక్ లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఉపాధి హామీ కూలి పనులకు వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురై కాలు విరిగి అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం పొందుతున్న వీరభద్ర భాస్కర్ నాయక్ లను ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వరరావు తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడున్న వైద్యాధికారులకు మాజీ మంత్రి పల్లె సూచించారు. త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితాన్ని పొందాలని పేర్కొన్నారు. ఏ ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మాజీ మంత్రి వెంట స్థానిక టిడిపి నాయకులు వెంకటరాముడు ,నరేష్ , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు,అనంతరం అనంతపురం బస్టాండ్ సమీపంలోని కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్లమడ మండలం వెళ్ళమద్ది కి చెందిన లక్ష్మన్న భార్య సరోజమ్మ కాలు ఆపరేషన్ చేయించుకోవడంతో ఆమెను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడున్న వైద్యులకు సూచించారు. లక్ష్మన్న భార్య సరోజమ్మ త్వరగా కోలుకుని ఆరోగ్యకరంగా జీవితం గడపాలని కోరారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి తో పాటు ఆసుపత్రి నిర్వాహకులు అభిషేక్, వెళ్ళమద్ది లక్ష్మన్న ,స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన టీచర్ మాణిక్యంబకు సత్కారం




**ఉప్పలగుప్తం (నవభూమి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం కామరాజ్ పేట లో ఉన్న ఎంపీపీ పిఎస్ స్కూలు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మహాదశ మాణిక్యంబ టీచర్ ఉప్పలగుప్తం విలసవిల్లి స్కూలుకు బదిలీ అయ్యారు సందర్భంగా మంగళవారం గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆమెని సత్కరించడం జరిగింది అలాగే విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఆమె చేత కేక్ కటింగ్ చేయించారు అలాగే విద్యా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో వస్త్రాలు ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక ఎంపీటీసీ తాళ్ల లలిత రవి చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నామాడి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు ధోనిపాటి వెంకట రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఓలేటి రాంబాబు, విద్య కమిటీ చైర్మన్ జనిపల్లి ప్రవీణ్ కుమార్, టీచర్ జొన్నడ గౌరీదేవి అంగన్వాడి టీచర్ కోటుం బేబీ గంగారత్నం, తాళ్లశ్రీనివాసరావు, జనిపెల్ల సంపత్ కుమార్, నామాడి ధన శంకర్, నామాడి నుజహాన్, ధోనిపాటి బాబ్జి, పేయ్యల వెంకటేశ్వరరావు, తాళ్ల నాగరాజు, పేయ్యల వినోద్ కుమార్ విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటికి కొత్త స్మార్ట్ మీటర్లు వద్దు

**మాడుగుల ఏప్రిల్ 22 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్ కాంప్లెక్స్ వద్ద స్మార్ట్ కరెంట్ మీటర్ వద్దు పాత మీటర్లే ముద్దు అంటూ నినాదాలు చేసి పోస్టర్లు విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంచబోమని , మా ప్రభుత్వం వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి హామీ ఇచ్చింది.స్మార్ట్ మీటర్లు వద్దని పెడితే పగలగొట్టండి అని ప్రతిపక్షంలో ఉండగా లోకేష్ పిలుపునిచ్చారు.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం షాపులకు ఇల్లులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు.మన కరెంటు బిల్లులో 15 వేల రూపాయలు వాయిదాల పద్ధతిలో వసూలు చేస్తామని డిమాండ్ బట్టి రాత్రిపూట ఎక్కువ చార్జీలు వసూలు చేస్తారని ఈ ఒప్పందం చేసుకోవడానికి తోలి నుండి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది అన్నారు.రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఎదుట పబ్లిక్ హీరింగ్ సందర్భంలో కరెంటు చార్జీలు పెంచొద్దని తెలియజేసిన సెకి ఒప్పందం సోలార్ విద్యుత్ యూనిట్ 1.99 రూపాయలకి టెండర్లు పాడిన సెకి తో 2 రూపాయల 49 పైసలకి ఒప్పందం చేసుకున్నారు.దీని వలన ప్రజలపై కరెంటు చార్జీలు భారం పెరుగుతుంది. 2022 – 23 వాడుకున్న కరెంటు ఆనాడు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో 15.48 కోట్ల రూపాయలు భారం వేయడం దుర్మార్గం అన్నారు. చార్జీలు పెంపు ఇటు స్మార్ట్ మీటర్ల తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.అందుకే పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రజలు అందరూ ప్రభుత్వాలను నిలదీయాలి.స్మార్ట్ మీటర్లు ఆపాలని , పెంచిన చార్జీలు ట్రూ అఫ్ చార్జీలు రద్దు చేయాలని జరిగే పోరాటాల్లో ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో కర్రీ నాగరాజు గాలి కిరణ్ కుమార్. షేక్ చాందిని. మహేష్. పెంటోజి. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్ బుధవారం 23,ఏప్రిల్ 2025



## ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు

**అమరావతి-నవభూమి:** ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి తన అధికారిక నివాసం 1 జన్‌పథ్‌కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేశారు. మంగళవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఉదయం 10.30 గంటలకు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను, 11.30కి కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, మధ్యాహ్నం 2గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యే అవకాశముంది.చంద్రబాబుకు ఘన స్వాగతంఢిల్లీ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఘనస్వాగతం లభించింది. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్వాగతం పలికారు. అప్పలనాయుడు, ఆయన సతీమణి ప్రభా నాయుడు అరసవెల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేశారు.పోప్ ఫ్రాన్సిస్ మృతికి సీఎం సంతాపం పోప్ ఫ్రాన్సిస్ మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. ఆయన సోమవారం ఎక్స్‌లో స్పందిస్తూ... 'ప్రపంచ ప్రజలను ప్రేమ, దయాగుణం దిశగా నడిపిన ఓ మహావ్యక్తి పోప్ ఫ్రాన్సిస్. ఆయన మృతి ప్రపంచ క్యాథలిక్ సమాజానికి తీరని లోటు' అని పేర్కొన్నారు.

## మోద కొండమ్మ ఆలయ అభివృద్ధికి 10 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల ఏప్రిల్ 22 నవభూమి :**మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కి పాడేరు గ్రామానికి చెందిన భక్తులు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. పాడేరు గ్రామానికి చెందిన నవర బబ్లూ (గోల్డ్ షాపు)10 వేల రూపాయలను అమ్మవారి ఆలయ అభివృద్ధి విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు.ఈ కార్యక్రమం లో గెంజి రాజేష్ కుమార్ (ఉప సర్పంచ్) , యన్నంశెట్టి వెంకటరావు ఘాట్ రోడ్ , దాసరి రాజు వీరనారాయణం , కన్నారావు వీరనారాయణం, కొన సత్తిబాబు శ్రీరాంపురం , పడాల అప్పల నాయుడు , ముమ్మిన రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరించండి ప్రత్యామ్నాయ పంటలపై రైతులుకు అవగాహన కల్పించండి

### వ్యవసాయ అధికారి రామ్మోహన్



**మద్రిపాడు (నావభూమి):**మండల పరిధిలోని పల్లవోలు గ్రామాలలో రైతులు మట్టి నమూనాలు పై మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పోషక లోపాలు గుర్తించి ఏ ఏ ఎరువులు ఎంత మోతాదులో వేసుకోవాలి తెలుసుకోవచ్చు. అదేవిధంగా సమస్యాత్మక భూములైన చౌడు భూములను గుర్తించి వాటిని సరి చేసుకోవచ్చు. రసాయనకి ఎరువుల ఖర్చును తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు. ఈ వేసవి కాలంలో తక్కువ నీటితో పండే పంటలైన పెసర మరియు నువ్వుల పంటలను వేసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో వి ఎ ఎలు లహరి, సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనలో కృషి పట్టుదలతో పాటు సృజనాత్మకత అవసరం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల - నవభూమి :** లక్ష్య సాధనలో కృషి,పట్టుదలతో పాటు సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి విద్యార్థులకు తెలిపారు.మంగళవారం బాపట్ల జిల్లా ఇంకొల్లులోని ఆదర్శ శ్రీసాయిరామ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు ఎస్పీని కలిసేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చారు.ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు పాఠశాల యాజమాన్యం వారిని తీసుకొని వచ్చారు.జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడి వారు ఎంచుకున్న లక్ష్యాల గురించి,ఉపాధ్యాయులు బోధించే విధానం గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని,ఆ లక్ష్యాలను సాధించడం కోసం అనునిత్యం కృషి చేయాలన్నారు.లక్ష్యాలను చేరుకోవడం కోసం పుస్తకాలతో పాటు, జనరల్ నాలెడ్జ్,ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు ఉపయోగించుకుని కృషి చేయాలన్నారు.అనుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి, పట్టుదల అవసరమన్నారు.వీటితో పాటు సృజనాత్మకత మేళవించి కృషి చేస్తే ఆశించిన ఫలితాలు సులభంగా పొందవచ్చునన్నారు.మనం చదువుపై దృష్టి పెడుతూనే నిర్దేశించుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉండాలన్నారు.ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతి విషయం గురించి పరిశోధనాత్మకంగా విశ్లేషించుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి తన ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.వేసవి సెలవులను ప్రతి ఒక్కరు ఆహ్లాదకరంగా గడిపి రాబోయే విద్య సంవత్సరంలో మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ తోటకూర విజయభాస్కర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అవంతి,శ్రావణి ,శ్రీలక్ష్మి,అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ రంగం బలోపేతానికి

# తక్షణ ఆర్థిక సాయం అవసరం !

◆ ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ, ఏప్రిల్ 22 (నవభూమి)** :ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఏపీ పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్ ను జాతీయ గ్రిడ్ కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ (%=జుఫ్జీ%) ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. %=జుఫ్జీ% ద్వారా గ్రీన్ ఎనర్జీ వనరుల అంచనా, షెడ్యూలింగ్, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్ పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (%+చీూ%) ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్ కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

### ధాన్యం కొనుగోలులో అదనపు లక్ష్యాలను

# సాధించడానికి చర్యలు తీసుకుంటాం




**బాపట్ల - నవభూమి :** జిల్లాలో రైతులు పండిరచిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నుండి 30 వేల మెట్రిక్ టన్నులు అదనపు లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి తీసుకోవలన చర్యలపై జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులు,మార్కెటింగ్ శాఖ అధికారులు,రైతు సంఘాలు ప్రతిని ధులు,రైతులు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్,లేట్ ఖరీఫ్ రబీ సీజన్లుతో కలిపి 1లక్ష 80 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం దిగుబడులు వచ్చాయన్నారు.ప్రభుత్వం జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని అని చెప్పారు.బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రైతుల నుండి 47 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.బాపట్ల నియోజకవర్గంలో రైతులు వద్ద 47 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం రైతులు పండిరచిన వరి ధాన్యం పదివేల మెట్రిక్ టన్నుల రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలుతీసుకుంటా మని ఆయన చెప్పారు.గ్రామాలలో రైతు సేవా కేంద్రాలకు ముందుగా ధాన్యం తెచ్చిన రైతుల నుండి ముందుగా పంట కొనుగోలు చేయాలన్నారు.రాబోయే సీజన్‌లో 5204 బిపిటి రకం పంటలు సాగు చేసే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.రైతులు వరి ధాన్యంలో కొత్త రకాలు పండిరచే విధంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి సూచనలు సలహాలు తీసుకోవాలని ఆయన చెప్పారు.రైతులు ఒకే రకమైన పంటలు కాకుండా పంట మార్పిడి విధానానికి వెళ్లాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రైతులు పండిరచిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు.బాపట్ల నియోజకవర్గంలో ఖరీఫ్,లేట్ ఖరీఫ్ రబీతో కలిపి 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందన్నారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి,జిల్లా మంత్రులతో కలిసి జిల్లాకు మరో 30 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అదనపు లక్ష్యాలను ఇవ్వ వలసిందిగా కోరతామని ఆయన చెప్పారు.రాబోయే సీజన్‌లో డిమాండ్ మేరకు వరి సాగును చేయాలని ఆయన రైతులను కోరారు.ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి



**బాపట్ల - నవభూమి :** గ్రామ సచివాలయ వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు.మంగళవారం,స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయాల ద్వారా నిర్వహించే వివిధ సర్వేలపై ఆయన ఆరా తీశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మనమిత్ర వాట్సాప్ సేవ పోర్టల్ ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని క్లస్టర్లలో ఇంటింటికి వెళ్లి అక్కడ వారితో మనమిత్ర యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేసి,వారికి కరపత్రాలు అందజేయాలన్నారు.వారి ఫోన్‌లో మన మిత్ర యాప్‌ను డౌన్లోడ్ చేయించాలన్నారు.అందులో వారిచే హాయ్ అని టైప్ చేసి తరువాత వారి ఫోటోను యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఒకవేళ ప్రజలు వారి యొక్క ఫోటోలను అప్లోడ్ చేయుటకు ఇష్టపడని పక్షంలో వారి ఇంటిని అయినా ఫోటో తీసి అప్లోడ్ చేయాలన్నారు.దాని ద్వారా సర్వే పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.మనమిత్ర యాప్ ద్వారా 210 ప్రభుత్వ సర్వీసులు మే 1 నుండి అందుబాటులోకి వస్తాయన్నారు. ఒక సచివాలయ ప్రాంతం నుండి వేరొక సచివాలయ ప్రాంతానికి వలస వెళ్లిన వారి యొక్క కుటుంబాల సర్వేను పూర్తి చేయాలన్నారు.ఇంటి వద్ద పనికి సంబంధించిన సర్వే పూర్తి అయినదని,అందులో 125 మందిని గుర్తించడమైనదని,వారిలో ప్రభుత్వం చే నిర్వహించబడిన పరీక్షలో 30 మంది అర్హత పొందియున్నారని వారికి త్వరలో పని కల్పన జరుగుతుందని ఆయన తెలిపారు.ఆధార్ లేని పిల్లల సర్వేలో 1091 మందికి వెరిఫికేషన్ చేయాలన్నారు.వారికి ఆధార్ ఉందా లేదా,జనన ధ్రువీకరణ పత్రం ఉన్నాయా లేదా అని చూడాలన్నారు.బర్త్ సర్టిఫికెట్లు ఉండి ఆధార్ లేని వారికి వెంటనే ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని ఆయన తెలిపారు.బర్త్ సర్టిఫికెట్ లేని వారు ఆర్డిఓ దగ్గర నుండి ధ్రువీకరణ పత్రం పొంది ఆధార్ ఎన్రోల్మెంట్ చేయాలని ఆయన తెలిపారు.ఇంటి చిత్రాలు,గృహాల జియో కోఆర్డినేషన్ సర్వేను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు.సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలన్నింటిని ఈనెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. సచివాలయ సర్వీసుల ద్వారా వసూలు చేసిన మొత్తాలను ఎప్పటికప్పుడు బ్యాంకులో డిపాజిట్ చేయాలని,అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీదారుల ప్రజాభిప్రాయాలపై వారిని సంప్రదించి వారు సంతృప్తిని వ్యక్తపరిచే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఐవిఆర్‌ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు మరలా పునరావృతం కాకుండా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 60 సంవత్సరాల వయస్సు నిండిన వారికి క్రొత్తగా సీనియర్ సిటిజన్ కార్డుల కొరకు యాప్‌ను అందుబాటులోనికి తీసుకువచ్చిందని,అందులో 60 సంవత్సరాల పైబడిన వారి వివరాలను నమోదు చేసి వారికి కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ,వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి,రేపల్లె డిఎల్డిఓ పద్మ,చీరాల డిఎల్‌డిఓ పద్మావతి,అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి



**బాపట్ల - నవభూమి :** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు.మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెరుకుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు, నిర్వాహకులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.జిల్లా ఎస్పీ పాఠశాల విద్యార్థులు,నిర్వాహకులు ఏప్రిల్ 22 తేది వరల్డ్ ఎర్త్ డే పురస్కరించుకొని ప్రజలకు పర్యావరణ స్పృహ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరల్డ్ ఎర్త్ డేను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఢల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వాహకులు కలిసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రజలకు గుర్తు చేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమిపై కాలుష్య సమస్య తీవ్రంగా మారిపోయిందన్నారు.ఇది ప్రకృతికి ఎంతో హాని కలిగిస్తుందన్నారు.భూమిని రక్షించడం మన బాధ్యత ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జీవనశైలిలో మార్పులు తీసుకురావాలన్నారు.పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం నుండి భూమిపై ఉన్న జీవరాసులు,చెట్లు కాపాడుకోవాలన్నారు.భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు.వాటి స్థానంలో త్వరగా భూమిలో కలిసిపోయే పదార్థాలతో తయారు చేసే కవర్‌లు, సంచులను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఏడుకొండలు రెడ్డి,వందన శర్మ,సుభాష్ చంద్ర బోస్,శివ ప్రసాద్,ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్దే నా లక్ష్యం.. ప్రజల అభీష్టమే నా మార్గం

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



**బాపట్ల - నవభూమి :** అభివృద్దే నా లక్ష్యమని ప్రజల అభీష్టమే నా మార్గమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు.మంగళవారం మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి,ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పెండిరగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు డ్రైనేజీ వ్యవస్థ కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు చేయాలని అధికారులకి ఆదేశించారు.డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి శ్రీకృష్ణకు పితృవియోగం..పలువురు నివాళులు



**బాపట్ల - నవభూమి :** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ తండ్రి గొట్టిపాటి లక్ష్మి నారాయణ మృతిచెందారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు విన్నకోట సురేష్ లక్ష్మినారాయణ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,పసుపులేటి మహేష్,కామిశెట్టి సాయి బాబు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి



**బాపట్ల - నవభూమి :** పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మూర్తి రక్షణ నగర్ వద్దగల బాపట్ల పురపాలక సంఘం మంచినీటి చెరువును మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.వేసవి ఎద్దడి దృష్ట్యా చెరువును మోటార్ల ద్వారా నింపే ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత నీటిమట్టం 19 అడుగులగా ఉందన్నారు.రానున్న 4 రోజుల్లో పూర్తిస్థాయి 24 అడుగుల సామర్థ్యాన్ని నింపుతామన్నారు .వేసవి అయినప్పటికీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వారి ఆదేశాల ప్రకారం త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు సరఫరా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్ కృష్ణారెడ్డి,ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

## నియోజకవర్గస్థాయి ఎన్నికల బూత్ స్థాయి అవగాహన కార్యక్రమం

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నియోజకవర్గస్థాయి ఎన్నికల బూత్ స్థాయి అధికారులకు బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి,బాపట్ల తహసీల్దార్ షేక్ సలీమా,కర్లపాలెం తహసీల్దార్ సుందరమ్మ,పిట్టలవానిపాలెం తహసీల్దార్ వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు.




# మల్లాం సమస్యను శాంతియుతంగా పరిష్కరించాం: కలెక్టర్



**పిఠాపురం-నవభూమి :**కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లాం గ్రామంలో సాంఘిక బహిష్కరణ అంశాన్ని శాంతియుతంగా పరిష్కరించామని కలెక్టర్ సగిలి షాన్‌మోహన్ తెలిపారు. ఈ సమస్యకు సంబంధించిన పూర్వపరాలను పరిశీలించి సాంకేతికంగా పరిష్కరించే నిమిత్తం కాకినాడ ఆర్డీవో, పిఠాపురం తహశీల్దార్, సీఐ, ఏఎస్‌డబ్ల్యూవో ఆధ్వర్యంలో ఇరువర్గాలతో శాంతి కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. ఒక వర్గం నుం చి దుర్గాడ సత్తిబాబు, కాలదారి రాంబాబు, ఎ ద్దు సుబ్రహ్మణ్యం, అంగులూరి నూకరాజు, కడి తి కృష్ణారావు, దాట్ల సూరిబాబు... మరోవర్గం నుంచి కుంపట్ల చెల్లారావు, మలిరెడ్డి రామచంద్రరావు, రంగనాథం అప్పన్న, కొప్పన వీర్రాజు, కొండపల్లి కొండారావు, బుర్రా వీరేష్‌బాబు శాంతి కమిటీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఒక వర్గంపై విధించిన సాంఘిక బహిష్కరణను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటు ందని సమావేశంలో నిర్ణయం తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇరువర్గాల్లో ఎవరైనా సోషల్ మీడి యా ద్వారా తప్పుడు ప్రచారం, ప్రకటనలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సం ఘటనలు జరగకుండా ఏమైనా వివాదాలు జరిగితే కలిసి కూర్చుని పరిష్కరించుకోవాలని స భ్యులు అంగీకారానికివచ్చారని కలెక్టర్ చెప్పారు.విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చర్యలుమల్లాం గ్రామంలో రెండు వర్గాల మద్య జరిగిన సంఘటనలకు సంబంధించి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర సామాజిక మాద్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావు, పిఠాపురం సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న తాండ్ర సాంబశివరావు



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో జిల్లా సీనియర్ మాజీ సైనికులు హానరరీ కెప్టెన్ షేక్ అల్లావుద్దీన్ కుమారుడు షేక్ ఫిరోజుద్దీన్ అబ్దుల్ సబీనల వివాహ రిసెప్షన్ వేడుకలలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని వధూ వరులకి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల కమ్మ కళ్యాణ మండపంలో బాపట్ల ప్రముఖులు సీనియర్ రాజకీయ నాయకులు చేజర్ల నారాయణ రెడ్డి కుమారుడు విష్ణు వర్ధన్ రెడ్డి నవ్యతేజశ్రీల వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరులను వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్‌టియు ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పీవీ నాగరాజు,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషారెడ్డి,మాజీ సైనికులు అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ,సీనియర్ మాజీ సైనికులు బావుజీ పాలెం సర్పంచ్ నజీర్,ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు,బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తోట దుర్గారావు,సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి.కృష్ణారావు,బాలా వెంకట కృష్ణా రెడ్డి,రుక్మధర రావు,డి.వెంకటేశ్వర్లు,బోలగని శ్రీనివాసరావు, రాంప్రసాద్ రెడ్డి,వుడా నాగరాజు,కరి సుబ్బారావు,పలప్రోలు వాసు,శివ కేశవ రెడ్డి,సింగా రెడ్డి,సింగయ్య,పసుపులేటి ప్రసాద్,ధర్మా రెడ్డి, పోతురాజు రెడ్డి, వీరాస్వామి,కొత్త శ్రీనివాసరావు,బసివి రెడ్డి,సయ్యద్ అఖిల్,ఖలీల్,అబ్దుల్ రజాక్,నిజాముద్దీన్,ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,మిరియాల సుబ్బారావు, విశ్వనాథ్,రఘు,బొడ్డు అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ముత్తిరెడ్డి బాలనాయుడు స్మారకర్థం కర్రసాము ప్రదర్శన

### ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో

### పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు







**బాపట్ల – నవభూమి :**కామ్రేడ్ ముత్తిరెడ్డి బాలనాయుడు స్మారకర్థం బాపట్ల పట్టణంలోని ఏఐటియుసి ముఠా యూనియన్ బాపట్ల పట్టణ కిరాణా సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో కర్రసాము పదర్శన నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ రాజీవ్ గాంధీ కాలనీలోని కామ్రేడ్ ముత్తిరెడ్డి బాలనాయుడుకి ఘనంగా నివాళులు అర్పించి కొండపాటూరు పోలేరమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా పోలేరమ్మ తల్లి ప్రభకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాపట్ల పట్టణ కిరాణా సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ బాపట్ల ఆధ్వర్యంలో 8వ సంవత్సరం తిరునాళ్ళ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు.తిరునాళ్ళ సందర్భంగా రాజీవ్ గాంధీ కాలనీలోని ముత్తిరెడ్డి బాల నాయుడు స్మారక స్తూపం వద్ద నుంచి డీజేలతో,కర్ర సాము సాధన గరిడి,కోలాటాలు,డప్పుల కళాకారుల ప్రదర్శనలు తో ముఠా కార్మిక యూనియన్ సభ్యులకుతో కలిసి కొండపాటూరు పోలేరమ్మ తల్లి ప్రభను ఊరేగింపుగా తీసుకువెళ్ళారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనిపూడి రవి కుమార్,ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, మామిడి బత్తుల అశోక్,పమిడిపోయిన రామాంజనేయులు,కంచర్ల యేసు రత్నం,బాపట్ల పట్టణ కిరాణా,సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీ వరకు అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తుల గడువు పొడిగింపు

**బాపట్ల – నవభూమి :** అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ దరఖాస్తుల గడువు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారత రక్షణ శాఖ వివిధ దళాల రిక్రూట్మెంట్లో నూతనంగా ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకంలో భాగంగా ఆర్మీలో ఉద్యోగాల ప్రకటన జారీ అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అగ్ని జనరల్ డ్యూటీ,అగ్ని వీర్ టెక్నికల్,అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్,స్టోర్ కీపర్ టెక్నికల్ అగ్ని వీర్ ట్రేడేస్మేన్ విభాగాలలో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని అర్హులైన యువత నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకమునకు రాత పరీక్షను ఆన్లైన్ ద్వారా జూన్ 2025న నిర్వహించడం జరుగుతుందని,తెలుగు భాషతో పాటు 13 భాషల్లో పరీక్ష నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.ఆసక్తిగల యువకులు 25 ఏప్రిల్ 2025వ తేదీ లోపు %షుషు.యశీఱఅఱఅసఱుఖఱుఖతీఎఎ.అఱష.ఱఅ% వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నియామక వివరాలనుపై వెబ్సైట్‌లో తెలుసుకోవచ్చునని,ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోవాలని,ఈ నియామకం పారదర్శకంగా జరుగుతుందని,కేవలం ప్రతిభ,మార్కుల ప్రాధాన్యత మేరకే నియామకం జరుగుతుందని,ఎటువంటి మధ్యవర్తుల మాటలు వినవద్దని ఆయన కోరారు.

# ఉపాధి హామీ పథకంలో పనులు విస్తృతంగా కల్పించాలి



**బాపట్ల – నవభూమి :** ఉపాధి హామీ పథకం కింద అధికారులు విస్తృతంగా పనులు గుర్తించి, నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు.వీక్షణ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులతోను ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాలలో వలసలు పూర్తిగా నివారించాలంటే నిరుపేదలకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో చెరువులు,పంట కాల్వల పూడికతీత,మరమ్మతులు చేయాలని,అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు బాపట్ల జిల్లాలో 50 వేల పని దినాలు దాటేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలకు మించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు.ఏడాదిలో 73 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు.నిరుపేదలకు పని కల్పిస్తే జిల్లా జిడిపి పెరుగుతుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు.యంత్రాలతో పని చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చుండూరు మండలంలో పనుల పురోగతి లేకపోవడం ఏమిటని సంబంధిత ఎంపీడీవోను కలెక్టర్ నిలదీశారు.కథలు చెప్పడంమాని, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు.లక్ష్యాలను 50శాతం చేరుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.యద్దనపూడి,వేమూరు మండలాలలోనూ పురోగతి లేకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు.దొంగ మాస్టర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయని,వాటిపై విచారణ అధికారులను నియమిస్తాం,క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు.ఉపాధి హామీ పనులలో అవినీతి,అక్రమాలు జరిగితే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అక్రమాలకు తావులేకుండా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు.ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లా వ్యాప్తంగా 1.09 లక్షల మొక్కలు ఈ సంవత్సరంలో అధికారులు నాటించాలని కలెక్టర్ చెప్పారు.రహదారుల వెంట 120 ఎకరాలలో మొక్కలు నాటాలని తెలిపారు.52 కిలోమీటర్ల మేర పంట కాల్వల గట్లపై మొక్కలు నాటడం లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు.3,257 ఎకరాలలో ఉద్యాన పంటలు నాటాలన్నారు.అందులో భాగంగా బాపట్ల మండలంలోనే 484 ఎకరాలలో మొక్కలు నాటాలన్నారు.మిగిలినవి ఆయా ప్రాంతాలలో నాటాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలోని కనీసం 20 ఎకరాలలో మొక్కలు నాటడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఐదు హెక్టార్లలో మడ అడవులు పెంచాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు.ఒక వెయ్యి ఎకరాలలో సామాజిక వనాలు ఏర్పాటు చేయాలన్నారు.25 మండలాలలో 25 పల్లె వనాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.తీర ప్రాంతాలలో పండ్ల మొక్కలు విస్తృతంగా నాటాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.జిల్లాలోని తీర ప్రాంతం వెంట 30 వేల మొక్కలు నాటాలని,అవి పెరిగే వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు.తీర ప్రాంతాలలో 40 రిసార్ట్స్‌లు ఉన్నందున వాటి ఎదురుగా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత రిసార్ట్స్ యజమానులదేన్నారు.ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.సూర్యలంక,వాడరేవు,రామాపురం తదితర బీచ్‌లు సుందరీకరణ చేసి అహ్లాదాన్ని పంచే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు.ఉపాధి హామీ పనులను ఈనెలాఖరులోపు గుర్తించాలని,మే నెలలో ప్రతిపాదనలు,తదుపరి మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.జూన్ నెలలో పనులు ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ,మండల స్థాయిలో కమిటీలు వేయాలన్నారు.నాలుగువేల ఇంకుడు గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1,952 ఇంకుడు గుంతలు నిర్మించడం ఏమిటన్నారు.ఉపాధి హామీ పనుల అనుసంధానంపై అధికారులకు కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురిని నిలదీశారు.మీరు పనిచేస్తున్న విధుల పట్ల కనీసం అవగాహన లేకపోతే ఎలా పని చేస్తారు,నిబద్ధతతో పనిచేయాలని ఆయన మందలించారు.ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు లక్ష్యం మేరకు నాటాలని ఆయన చెప్పారు.పంట కాల్వలలో నీరు లేనప్పుడే పనులు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి,ఎంపీడీవోలు,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ప్రభకు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు



**బాపట్ల – నవభూమి :** కొండపాటూరి పోలేరమ్మ తల్లి తిరుణాల మహోత్సవం సందర్భంగా చీల్ రోడ్డు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రభకు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఇంచార్జ్ గంట అంజిబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ







**బాపట్ల – నవభూమి :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024 – 2025 పథకం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరముల పంపిణీ కార్యక్రమం బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని లబ్ధిదారులకు వ్యవసాయ యంత్ర పరికరములను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్లవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్ మరియు మార్కెట్ యార్డ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారం


**భీమవరం- నవభూమి:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 237 అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీ క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులను విన్నవించిన సమస్యలలో కొన్ని..తమ కుమారుడికి ఎకరం పొలం రాసి ఇచ్చామని, అతడు హైదరాబాద్‌లో ఉంటూ తమను చూడడం లేదని తిరిగి ఆస్తి మాకు అప్పగింగి న్యాయం చేయాలని తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామానికి చెందిన పెరుమళ్ళ సత్యనారాయణ దంపతులు అర్జీని సమర్పించారు.ఆకివీడు మండలం సిద్ధాపురం, చిన్నమిల్లి గ్రామాల పరిధిలో జిరాయితీ పట్టా భూములు ఫిషర్‌మెన్ సొసైటీ భూములలో కేంద్ర ప్రభుత్వం పరిష్కారంలో ఎన్‌బీడబ్ల్యు ఎల్ ఆమోదం మేరకు తమ భూములు ఇప్పించాలని కోనాల ఏసు పాదం, కర్ర మోషే, ఉచ్చుల చెల్లయ్య కోరారు.తన భూమి ఆక్రమణకు గురైందని, సర్వే చేయించి హద్దులు చూపాలని పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామానికి చెందిన బొక్క చంద్రావతి కోరారు.ఇరగవరం మండలం తూర్పు విప్పర్రులో కాలువ గట్టును ఆక్రమించుకుని ట్రాక్టర్లు వెళ్లకుండా, వ్యవసాయ పనులకు ఆటంకం కల్పిస్తున్నారు. చర్యలు తీసుకోవాలని రైతులు ఎ.సూర్యనారాయణ, ఎ.లక్ష్మీనరసింహరావు కోరారు. రహదారికి తూములు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.పెంటపాడు మండలం పరిమెళ్లలో రహదారికి అక్రమంగా మురుగు తూములను పెట్టి ఇబ్బందులు కలిగిస్తున్నారని గ్రామానికి చెందిన చవ్వాకుల వెంకటలక్ష్మి కోరారు.

## చెత్త ఏరుకునే వారి వివరాల నమోదు



**భీమవరం- నవభూమి:**రోడ్లపై వ్యర్థాలను ఎరుకునేవారిని గుర్తించి వారికి మెరుగైన జీవన విధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్‌డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్) పథకంలో నమోదు కార్యక్రమాన్ని భీమవరం మునిసిపాల్టీలో సోమవారం చేపట్టారు. గతంలో అధికారులు గుర్తించిన 126 మందికి సమా చారం అందించారు. 82 మంది హాజరుకాగా ఆధార్ కార్డులల్లో వివరాలు సక్రమంగా లేకపోవడంతో 42 మంది వివరాలు నమోదు కాలేదు. 77 మంది వివరాలు నమోదు చేశారు. మరో రెండు రోజులు సర్వే కొనసాగుతుంది. సర్వేలో మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సర్వే కోఆర్డినేటర్ వినయ్‌కుమార్, పర్యవేక్షకులు చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.వ్యర్థాలను ఏరుకునేవారిని గుర్తించడంతోపాటు ఏకీకరణను నిర్ధారించేందుకు వృత్తిపరమైన ఫోటో గుర్తింపు కార్డులు ఇవ్వనున్నారు.వారికి భద్రత, శిక్షణ, నైపుణ్యం మెరుగదల, వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ కిట్స్) అందిస్తారు.ఈ%–%శ్రమ్‌లో నమోదు, ఆయుష్మాన్ భారత్ కింద వైద్య కవరేజీ నిర్ధారించే ఆరోగ్య బీమా అదించే చర్యలు తీసుకుంటారు. వ్యర్థాలను సేకరించే వాహనాలను కొనుగోలుకు అవసరమైన మూలధనం రాయితీ రూ.5లక్షల వరకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటారు.

# ప్రగతి పథం పట్టేనా?



**విజయనగరం-నవభూమి::**తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు జిల్లాలో అత్యధిక ప్రాంతాలకు ఆధారం. ఒకవైపు ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిర్మాణం పూర్తయితే ఎయిర్‌పోర్టు అవసరాలకు ఈ ప్రాజెక్టు నుంచే నీరివ్వాలి. విజయనగర కార్పొరేషన్ ప్రజలకు తాగునీటితో పాటు వేలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని జిల్లా ప్రజలు సంవత్సరాలుగా కోరుతున్నారు. గుర్ల మండలం ఆనందపురం వద్ద చంపావతి నదిలో చేపట్టిన తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టుకు 2004లో శంకుస్థాపన చేశారు. 2009లో కొన్ని నిధులు విడుదల చేశారు. ఆ తరువాత ఇంతవరకూ నిధుల జాడ లేదు. దీంతో ప్రాజెక్టు వ్యయం అమాంతం పెరిగిపోయింది. తాజాగా ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.40 కోట్లు కేటాయించింది. ఆ నిధులు కూడా విడుదల చేయని పరిస్థితి. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే రూ.800 కోట్లు అవసరమని ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో కలెక్టర్ అంబేద్కర్ ప్రభుత్వానికి వివరించారు. రాష్ట్ర మంత్రి నిమ్మల రామునాయుడు జిల్లా పర్యటనలో తారక రామతీర్థసాగర్‌పైనే ప్రధానంగా దృష్టిసారిస్తారని తెలిసింది. ప్రాజెక్టు డీపీఆర్, ప్రస్తుత పరిస్థితి? పూర్తికావాలంటే ఎన్ని నిధులు అవసరం? తదితర వాటిపై మంత్రి సమీక్షించనున్నారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలను మంత్రి పరిశీలించనున్నారు.కాలువల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఆనందపురం నుంచి ప్రధాన కాలువ ముళ్ల పొదలతో నిండిపోయింది. తుమ్మచెట్లు పెరిగిపోయి కాలువలను కప్పేశాయి. ఆనందపురం, నక్కలపేట, కోటగండ్రేడు, కలవచర్ల, గోశాడ, కెల్లా, మన్యపురిపేట, ఎస్‌ఎస్‌ఆర్.పేట తదితర గ్రామాల గుండా ఈ కాలువలు గొర్లిపేట కొండ వరకు తవ్వి వదిలేశారు. ఎస్‌ఎస్‌ఆర్.పేట వద్ద ఉన్న కొండను తవ్వి సొరంగం ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రాజెక్టు పరిసరాల్లో తుప్పు పట్టిన యంత్రాలు ఉన్నాయి. పూసపాటిరేగ మండలం కుమిలి గ్రామం వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉంచడంతోపాటు అక్కడ నుంచి వివిధ ప్రాంతాలకు నీరు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ ఏ పనులూ జరగడం లేదు.బొబ్బిలి ప్రాంతంలో కూడా ఇరిగేషన్ వనరులు నిర్వీర్యమయ్యాయి. గొలుసుకట్టు చెరువుల నిర్వహణను పూర్తిగా వదిలేశారు. పిరిడి ఛానల్‌కు సంబంధించి ఎమ్మెల్యే బేబీనాయన సొంత నిధులు ఇచ్చి మరమ్మతులు చేయడంతో గత పంట సీజన్ గట్టెక్కింది. ఈ ఏడాది కూడా కాలువల పరిస్థితి అంతే. మరోవైపు ఖరీఫ్ సమీపిస్తోంది.మడ్డువలస పనులకు బ్రేక్ వేలాది ఎకరాలకు నీరందించే వంగర మండలంలోని మడ్డువలస జలాశయం రెండోదశ పనులకు మధ్యలోనే బ్రేక్‌లు పడ్డాయి. ఆయకట్టు ద్వారా సుమారు 30వేల ఎకరాలకు నీరు అందుతుంది. గత ప్రభుత్వం కాలువల ఆధునికీకరణ పనులు, ప్రధాన గేట్లకు మరమ్మతులు, ఇతరత్రా పనుల కోసం అరకొర నిధులు విడుదల చేయడంతో నేటకీ పనులు కాలేదు. గుత్తేదారునికి సక్రమంగా బిల్లులు కూడా ఇవ్వలేదు. ఆధునికీకరణ పనులు చెయ్యకపోవటంతో గేట్లు వద్ద నీరు లీకవుతోంది. ఆంధ్ర, తాటిపూడి ప్రాజెక్టుల్లోనూ పేరుకు పోయిన పిచ్చిమొక్కలు, వ్యర్థాలు, పూడిక తీత పనులు చేయించాలని ఆయా ప్రాజెక్టుల ఆయకట్టు కింద ఉన్న రైతాంగం కోరుతోంది.మంత్రి పర్యటన ఇలాజలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విజయనగరం జిల్లాలో మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 8.30 గంటలకు గుర్ల మండలంలోని తారకరామ తీర్థసాగర్ స్పిల్‌వేను పరిశీలిస్తారు. అక్కడి నుంచి 9.30 గంటలకు బయలుదేరి కుమిలి వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులను పరిశీలిస్తారు. ఉదయం 11 గంటలకు అక్కడి నుంచి కలెక్టరేట్‌కు బయలుదేరి 12 గంటలకు అధికారులతో సమీక్షిస్తారు. ఆపై మీడియాతో మాట్లాడతారు. మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు శ్రీకాకుళం జిల్లా టెక్కలికి వెళ్లనున్నారు.

# కలుషితమవుతున్నా పట్టించుకునే వారేరీ..?



**పార్వతీపురం-నవభూమి:** జిల్లా కేంద్రం పార్వతీపురంలో పురాతన చెరువులు, కోనేరులు ఆనవాళ్లను కోల్పోతున్నాయి. కబ్జాదారుల చేతుల్లో చిక్కి కుదించుకుపోతున్నాయి. చెరువు గట్లపై ఆవాసాలు పెరిగిపోతున్నా.. రెవెన్యూ, మున్సిపల్ ప్రణాళిక విభాగం అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలో కొనేరులను తవ్వించడమే కాకుండా సుందరీకరణకు అప్పట్లో జమీందార్లు, దాతలు ఎంతో కృషి చేశారు. అంతే కాకుండా 1950 వరకు కోనేరుల నీటినే ప్రజలు తాగేందుకు ఉపయోగించే వారు. 1959లో పార్వతీపురం మున్సిపాల్టీగా ఏర్పడిన తర్వాత అప్పటి పార్లమెంట్ సభ్యులు వైరచర్ల చూడామణి దేవ్ తాగునీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. కోనేరుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. అయితే కాలక్రమంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం కారణంగా జిల్లా కేంద్రంలో చెరువులు, కోనేరులు పూర్వ వైభవాన్ని కోల్పోయి అధ్వానంగా మారాయి. వాటిపై ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని పట్టణవాసులు కోరుతున్నారు.కబ్జాలతో కుదించుకుపోతూ..నివాసాలు, వ్యాపార వాణిజ్య కేంద్రాల నిర్మాణంతో పట్టణంలో బోటువాని చెరువు ఉనికి కోల్పోయింది. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో దాని సుందరీకరణకు పాలకవర్గం ఆమోదముద్ర వేసినప్పటికి అది కాగితాలకే పరిమితమైంది. జగన్నాథపురంలోని పాత్రుడు కోనేరు చుట్టూ ఇదే పరిస్థితి నెలకొంది. గట్టు చుట్టూ నివాసాలు ఏర్పడ్డాయి. అక్రమ నిర్మాణాలు తొలగించి, సుందరీకరణ చేపట్టాలని ఆ ప్రాంతవాసులు అధికారులు చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు.పట్టణ నడిబొడ్డులో ఉన్న అమ్మిగారి కోనేరు అభివృద్ధికి 2012 సాధారణ సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినప్పటికి అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి.కలుషితమవుతూ..ఒకప్పుడు జిల్లా కేంద్ర ప్రజల దాహార్తి తీర్చి.. వ్యవసాయ భూములకు సాగునీరు అందించిన చెరువులు ప్రస్తుతం నిరాదరణకు గురవుతున్నాయి. వ్యర్థాలు, చెత్తాచెదారాలతో నిండి కలుషితమవుతున్నాయి. రోజురోజకూ అధ్వానంగా మారుతున్నాయి. జగన్నా?థపురం పాత్రుడు కోనేరు, ఎస్‌ఎన్‌ఎం నగర్ సమీపంలోని అమ్మగారి కోనేరు, బోటువాని చెరువు, కొత్తవలస నవదుర్గా ఆలయానికి ఆనుకొని ఉన్న చెరువులు రూపును కోల్పోయాయి. దుర్వాసనలతో పాటు దోమలకు నిలయంగా మారాయి.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో..పట్టణంలో చారిత్రక చెరువుల అభివృద్ధికి 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అడుగులు పడ్డాయి. బోటువాని చెరువు, పాత్రుడు కోనేరు, అమ్మిగారి కోనేరు, నవదుర్గా ఆలయం సమీపంతో పాటు బెలగాంలో లంకెల చెరువు అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. అప్పట్లో సుమారు రూ.2.50 కోట్లతో ప్రతిపాదనలు జరిగినప్పటికీ పాలకుల పర్యవేక్షణ లోపం, అధికారులు అశ్రద్ధ కారణంగా పనులు ముందుకు సాగలేదు. 2016లోనూ చెరువుల సుందరీకరణకు ప్రతిపాదనలు పంపాలని అప్పటి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించింది. ఎవరి నిర్లక్ష్యమో ఏమో కాని పనుల్లో మాత్రం ఎటువంటి పురోగతి లేదు.వైసీపీ పాలనలో ...గతవైసీపీ ప్రభుత్వం చెరువుల అభివృద్ధి, సుందరీకరణపై దృష్టి సారించలేదు. పైగా టీడీపీ ప్రభుత్వ హయాంలో చెరువుల పరిరక్షణకు మంజూరైన నిధులను దారిమళ్లించారనే ఆరోపణలు న్నాయి. వైసీపీ ప్రభుత్వ ఏర్పడ్డ తొలి ఏడాదిలోనే జిల్లా కేంద్రంలో కొత్తవలస నవదుర్గా ఆలయ చెరువుతో పాటు పాత్రుడు, అమ్మిగారి కోనేరుల అభివృద్ధికి సుమారు రూ.1.4. కోట్లు విడుదలయ్యాయి.

నవభూమి
www.navabhoomi.in
9
హైదరాబాద్
బుధవారం
23,ఏప్రిల్ 2025

## మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు



**అమరావతి-నవభూమి :**ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్ల నిమిత్తం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం విజయవాడలోని జల వనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో సమావేశమైంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఏ మాత్రం రాజీపడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని సూచించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీసుల అధికారులను ఆదేశించారు. గ్రామీణ రహదారులు అయినందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో చిలకలూరిపేట, విశాఖపట్నంలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. మోదీ సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ మే 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని సీఎస్ విజయానంద్ తెలిపారు.

## వాగు భూమి హాంఫట్



**కనిగిరి-నవభూమి:** కనిగిరి ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు రియల్టర్లు చెలరేగిపోయారు. ఖాళీ జాగా నుంచి ప్రభుత్వ, అసైన్డ్ భూముల వరకూ వదలకుండా ఆక్రమించి వెంచర్లు వేశారు. వాటిని అమ్ముకొని పెద్దమొత్తంలో సొమ్ము చేసుకున్నారు. వాగులు, వంకలు, పోరంబోకు, పశువుల బీడులను కబ్జా చేసి పోడు మట్టితో మెరకలు పోసి సొంతం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారి భూ అక్రమాలకు బ్రేక్ పడింది. దీంతో ఇప్పుడు కొత్త పంథాకు తెరలేపారు. వెనకుండి చక్రం తిప్పుతూ అధికారపార్టీ అండదండలున్న నేతలను ముందుంచి కథ నడిపిస్తున్నారు. వేలాది ఎకరాలు అన్యాక్రాంతం వైసీపీ హయాంలో వేలాది ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. పామూరు, కనిగిరి మండలాల్లో భూబకాసురుల పని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగింది. డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అప్పట్లో కనిగిరిలో జరుగుతున్న భూఅక్రమాలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లారు. ఈమేరకు వైసీపీ పాలనలో ప్రభుత్వ, పశువుల బీడు, పోరంబోకు భూముల ఆక్రమణ, కబ్జాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. మరోవైపు ప్రజల్ని అప్రమత్తం చేశారు. అదేసమయంలో జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ భూమేత బయటపడింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో భూ అక్రమాలపై సిట్ ఏర్పాటు చేశారు. ఎన్నికలు రావడంతో దర్యాప్తు కొనసాగలేదు. కనిగిరి ప్రాంతంలో భూ అక్రమాలు మాత్రం సాగుతూనే ఉన్నాయి.వాగులు ఆక్రమించి వెంచర్లుపట్టణంలోని కొత్తూరు ఆంజనేయస్వామి దేవాలయం వెనుకవైపు అరకిలోమీటర్ దూరంలోని సర్వే నంబరు 388/1లో 9.85 ఎకరాల అలుగు వాగు భూమి ఉంది. రెవన్యూ రికార్డులోనే అదేవిధంగా నమోదై ఉంది. ఈ వాగు వెంబడే ఉన్న 388/2లో 2.05 ఎకరాలు చుక్కల భూమి (22ఏ)గా ఉంది. ఈ చుక్కల భూమిని కొనుగోలు చేసిన రియల్టర్‌లు గత వైసీపీ ప్రభుత్వంలో వాగు ఆక్రమించి వెంచర్ వేసేందుకు సిద్ధపడ్డారు. ఆ సమయంలో 'వచ్చిన కథనాలతో అప్పటి మునిసిపల్ కమిషనర్, తహసీల్దార్ అప్రమత్తమై అడ్డుకున్నారు.

## ధరల కోత.. అక్రమ కొనుగోళ్లు



**ఒంగోలు-నవభూమి:** దక్షిణాదిలో ప్రస్తుత సీజన్ (2024-25)లో 105 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తికి బోర్డు అనుమతి ఇచ్చింది. సుమారు 161 మిలియన్ కిలోల పంట ఉత్పత్తి అయినట్లు అంచనా. పొగాకు కొనుగోళ్లు గతనెల 11న ప్రారంభమయ్యాయి. తొలిరోజు గరిష్ఠ ధర కిలో ఏకంగా రూ.280 పలికింది. గతేడాది కన్నా కిలోకు రూ.50 పెంచి ప్రారంభ ధరను వ్యాపారులు ఇవ్వడంతో ఈ ఏడాది కూడా గతంలో వలే మార్కెట్ హాట్‌హాట్‌గా ఉంటుందని రైతులు భావించారు. అయితే వారం, పది రోజులు గడిచేసరికే ఆ వాతావరణం పోయింది. వ్యాపారులంతా కూటమి కట్టి గరిష్ఠ ధరను కిలో రూ.280కి నియంత్రించారు. ఇక ఆ ధరకు కూడా తక్కువ బేళ్లకు ఇస్తున్నారు. మెజారిటీ బేళ్లను కిలో రూ.240 నుంచి రూ.260లోపుగా కొనుగోలు చేస్తున్నారు. మీడియం, లోగ్రేడ్‌లలో నాణ్యమైనదిగా భావించే బ్రౌన్‌రకం బేళ్లను మరింత తగ్గించి వేస్తున్నారు. వాటికి బోర్డు అధికారులు బిడ్డింగ్ పెట్టిన ధరలు కూడా ఇవ్వడం లేదు. రైతులు కూడా ఈ ధరలు చూసి నాణ్యమైన రకం బేళ్లను భవిష్యత్‌లో మంచి ధరలు వచ్చినప్పుడు అమ్ముకునే ఆలోచనతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచి ఒక మోస్తరుగా ఉన్నవి మాత్రమే తెస్తున్నారు. అలా అటు వ్యాపారులు, ఇటు రైతుల తీరుతో నిత్యం పలు కేంద్రాల్లో భారీగా బేళ్లు నోబిడ్ అవుతున్నాయి.25శాతం వరకు నోబిడ్లు ఎస్‌బీఎస్ రీజియన్‌లోని వెల్లంపల్లి, ఒంగోలు-2 వంటి కేంద్రాలలో నోబిడ్‌లు 25శాతం వరకూ ఉంటున్నాయి. ఇతర కేంద్రాల్లో 15శాతం వరకూ ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు వేలం కేంద్రాల్లో ధరలు పెరగకుండా కూటమి కట్టి వ్యవహారాలు నడుపుతున్న వ్యాపారులు తమకు అవసరమైన బేళ్లను బయట అక్రమంగా కొంటున్నారు. టంగుటూరు, ముక్తినూతలపాడు ప్రాంతాలకు చెందిన మధ్యస్థాయి డీలర్లు, వ్యాపారులు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జోరుగా అక్రమ కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. పొగాకు రంగంలో ఎగుమతిదారులుగా పేరున్న రెండు, మూడు కంపెనీల వారు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా బయట కొనుగోళ్లను ప్రోత్సహిస్తుండగా బోర్డు నిఘా విభాగం వాటిని నియంత్రించడంలో విఫలమైందన్న విమర్శలు ఉన్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**చీరాల-నవభూమి:**జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ప్రజా సమస్యల వేదిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెంకటమురళి పేర్కొన్నారు. సోమవారం చీరాల మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల వేదికలో జేసీ ప్రకర్‌జైన్‌తో కలిసి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి అర్జీలను అందజేశారు. వీరిలో అధిక శాతం భూములకు, నివేశన స్థలాలు, హౌసింగ్, పెన్షన్‌ల సమస్యలు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గిరిజన, విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు సంబంధించి ప్రతి మూడవ శనివారం మీకోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, చీరాల పట్టణ అభివృద్ధి పనులపై మాట్లాడారు. అలాగే పట్టణంలో నివాసముంటున్న సంచారజాతులు (వేస్ట్ పిక్కర్స్) ప్రాంతాన్ని పరిశీలించి సమస్యలు తెలుసుకొని త్వరలో వారికి నివేశన స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, డీపీవో ప్రభాకర్, డ్వామా పీడీ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ రాధా మాధవి, జిల్లా వైద్యాధికారి విజయమ్మ, జిల్లా సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల వేటపాలెం తహసీల్దార్‌లు గోపీకృష్ణ, పార్వతి పాల్గొన్నారు.

# మన జోన్‌పై రైల్వే రివర్స్..






**విశాఖపట్నం-నవభూమి:**విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కార్యకలాపాలను ప్రారంభించడానికి రైల్వేశాఖ మీనమేషాలు లెక్కిస్తోంది. రెండేళ్లలో జోనల్ కార్యాలయ నిర్మాణం పూర్తి చేసి, ఆ తరువాత ఆపరేషన్లు ప్రారంభిస్తామని సాకులు చెబుతోంది. ఇప్పటివరకు ప్రకటించిన రైల్వే జోన్లలో ఎక్కడ కూడా ఇలా జరగలేదు. ముందు కార్యకలాపాలు మొదలుపెట్టి ఆ తరువాత భూమిని సేకరించి నిర్మాణాలు చేపట్టారు. కానీ, ఇక్కడ మాత్రం ముందు నిర్మాణాలు.. ఆపైనే ఆపరేషన్లు అని రైల్వేశాఖ చెబుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అత్యధిక ఆదాయం వచ్చే వాల్తేరు డివిజన్‌ను వదులుకోవడం ఇష్టం లేని ఒడిశాలోని తూర్పు కోస్తా రైల్వే జోన్ అధికారులు తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని చెబుతున్నారు. విశాఖలో జోన్ ఆపరేషన్లు మొదలుకాకుండా వారే అడ్డం పడుతున్నారని తెలుస్తోంది. రాష్ట్ర విభజనలో భాగంగా విశాఖకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), పెట్రోలియం యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీలు వచ్చాయి. వీటిని ముందు అద్దె భవనాల్లో ప్రారంభించి...ఆ తరువాత నిర్మాణాలు పూర్తి చేసి, వాటిలోకి తరలించారు. ఏపీ మెడ్‌టెక్ జోన్‌ను కూడా అలాగే చేశారు. ఇది దేశవ్యాప్తంగా అమలులో ఉన్న విధానం. అంత ఎందుకు..? ఏపీకి రాజధాని నగరం లేకుండానే తెలంగాణ నుంచి తరలివచ్చేశారు.ఇప్పుడు ఓ వైపు పరిపాలన సాగిస్తూ మరోవైపు అమరావతి నిర్మాణం చేపడుతున్నారు. ఇంత చిన్న లాజిక్ కేంద్రం ఎందుకు మిస్ అయ్యారో మరి! మరోవైపు రైల్వే మంత్రిని నిలదీసి వెంటనే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని రాష్ట్ర ఎంపీలు అడగలేకపోతున్నారు.జోన్ ఆపరేషన్ విషయంలో జాప్యానికి ఇదీ ఒక కారణమని చెబుతున్నారు. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే నుంచి విడదీసిన గుంటూరు, గుంతకల్, విజయవాడ డివిజన్లను, విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు డివిజన్‌ను కలిపి 'దక్షిణ కోస్తా' జోన్‌గా ప్రకటించారు. దాదాపు ఏపీ మొత్తం ఈ జోన్‌లోనే ఉంది. ఇది ఒక్క విశాఖపట్నం ప్రజలకు పరిమితం కాదు. రాష్ట్రం అంతటికీ సేవలు అందిస్తుంది. కొత్త రైళ్లు కావాలన్నా, రైల్వే లైన్లు కావాలన్నా జోనల్ అధికారులే ప్రతిపాదనలు పెట్టాలి. అలా జరగాలంటే, ముందు జోన్ ఆపరేషన్లు మొదలు కావాలి. రైల్వేజోన్‌కు జనరల్ మేనేజర్ ప్రధాన అధికారి. ఆయనను తక్షణమే నియమించి విశాఖపట్నం పంపిస్తే ఆపరేషన్లు మొదలవుతాయి. పనులన్నీ ఒక క్రమపద్ధతిలో, వేగంగా పూర్తవుతాయి.రాయగడ డివిజన్‌లో మొదలైన ఆపరేషన్‌కొత్త జోన్‌లో భాగంగా వాల్తేరు డివిజన్ నుంచి విడదీసిన ప్రాంతాలతో ఒడిశాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటుచేశారు. ఇది భువనేశ్వర్ కేంద్రంగా పనిచేస్తున్న తూర్పు కోస్తా జోన్ పరిధిలోకి వస్తుంది. ఇది రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అడ్డా కావడంతో (ఒడిశా నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం) డివిజన్ ప్రకటించిన వెంటనే దానికి డివిజన్ రైల్వే మేనేజర్‌ని నియమించారు. భూసేకరణ, భవన నిర్మాణం లేకుండానే ఆపరేషన్ ప్రారంభించారు. అదే చొరవ విశాఖలోని జోన్ విషయంలో చూపించడం లేదు.జోన్ శంకుస్థాపన సంబరాలు ఏవీ?విశాఖలో ఈ ఏడాది జనవరి 8న కొత్త జోన్ కార్యాలయ నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలకు రైల్వే మంత్రి తప్పనిసరిగా హాజరవుతారు. కానీ విశాఖకు ఆ రోజు మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాలేదు. ఇక్కడ జోన్ ఏర్పాటు ఒడిశాకు నష్టమనే భావన వారిలో బలంగా ఉంది. దాంతో ముఖం చాటేశారు. ఎక్కడెక్కడి నుంచో రైల్వే ఉన్నతాధికారులు అంతా వచ్చారు. కానీ ఇక్కడ స్థానికంగా ఉన్న రైల్వే అధికారులు, ఉద్యోగులెవరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదు. వాస్తవానికి కొత్త జోన్ శంకుస్థాపన అంటే అది పెద్ద సంబరంలా జరగాలి. కానీ ఆ సంతోషం ఎవరిలోనూ లేదు. ఇప్పటికీ అందరిలోనూ అనుమానాలే. ఇక్కడ జోన్ ఆపరేషన్లు ఇప్పట్లో మొదలవుతాయని ఎవరూ భావించడం లేదు. అంత బలంగా ఒడిశా అధికారులు లాబీయింగ్ చేస్తున్నారని చెబుతున్నారు.ఇవిగో భవనాలు...రైల్వే జోన్ కార్యకలాపాలు తక్షణమే ప్రారంభించడానికి విశాఖలో అనేక భవనాలు అందుబాటులో ఉన్నాయి. రైల్వేస్టేషన్ పునర్నిర్మాణంలో భాగంగా స్టేషన్ బయట 'గతిశక్తి' పథకంలో భాగంగా నాలుగు అంతస్థుల భవనాలు రెండు నిర్మించారు. ఒక్కో అంతస్థులో 4,500 చదనపు అడుగుల స్థలం అందుబాటులో ఉంది. కింద గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడా కలుపుకొంటే దాదాపు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన కొత్త భవనాలు ఉన్నాయి. ఇవి కాకుండా డీఆర్ఎం బంగ్లా పక్కన ప్రభుత్వ పాఠశాలను ఇటీవల ఖాళీ చేయించేశారు. సుమా రు రెండు ఎకరాల విస్తీర్ణంలో అందులో తరగతి గదులు ఉన్నాయి. వీటిని జోనల్ కార్యాలయం పూర్తయ్యేంతవరకు ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కేంద్రంతో మాట్లాడి తక్షణమే రైల్వే జోన్ ఆపరేషన్లు మొదలయ్యేలా చూడాలి. దీనికి అవసరమైన గజిట్ ప్రకటించేలా చూడాలి.

# పరితపిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు




**రాజాం-నవభూమి:**'మా పిల్లాడు తప్పటడుగు వేస్తే ఆ మాస్టారు సన్మార్గంలో పెడతారు... మార్కులు తక్కువ వస్తే మరింత కష్టపడాలని ప్రోత్సహిస్తారు.. తినకూడనవి తింటే ఆరోగ్యం పాడవుతుందని సూచిస్తారు.. అమ్మనాన్నలకు పేరు తేవాలని సుద్దులు చెబుతారు.. నీతి కథలు బోధిస్తారు.. ఏ విద్యార్థి అయినా కాస్త విచారంగా కనిపిస్తే దగ్గరకు తీసుకుని యోగక్షేమాలు అడుగుతారు.. అందుకే ఆ మాస్టారే మాకు కావాలి..' అంటూ రాజాం పోలీస్‌స్టేషన్ రోడ్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. త్వరలో జరిగే ఉపాధ్యాయుల బదిలీల్లో పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావుకు బదిలీ కావొచ్చునని తెలుసుకుని వారంతా కలవరపడ్డారు. సోమవారం పాఠశాల వద్దకు చేరుకుని కొద్దిసేపు ఆందోళన చేశారు. శ్రీను మస్టారును బదిలీ చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఇదివరకే విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఎమ్మెల్యేను సైతం ఆశ్రయించారు. చివరి ప్రయత్నంగా ఉమ్మడి జిల్లా కలెక్టరేట్‌గా ఉన్న శ్రీకాకుళం కలెక్టరేట్‌కు సోమవారం బయలుదేరారు. అక్కడి గ్రీవెన్స్‌లో అధికారులకు తమ డిమాండ్‌ను వివరించారు. శ్రీను మస్టారును బదిలీ చేయవద్దని విజ్ఞప్తి చేశారు.రాజాం పోలీస్‌స్టేషన్ రోడ్డులో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకూ 213 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల హవా నడుస్తున్న ఈ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువుతుండడం గమనార్హం. ఈ ప్రత్యేకతను సాధించడంలో ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు కృషి కూడా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ స్కూల్ విజయనగరం జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలగా గుర్తింపు పొందింది. కాగా ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల చేసింది. దీంతో ఉపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావుకు బదిలీ అయ్యే అవకాశం ఉందని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు మాస్టారును ఇదే పాఠశాలలో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల సమావేశమై ఎంఈవో ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పడంతో వారు నేరుగా ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాజాగా శ్రీకాకుళం కలెక్టరేట్‌కు సోమవారం వెళ్లి వినతిపత్రం అందజేశారు.పునరాలోచించాలిశ్రీను మాస్టారు వచ్చిన నాటి నుంచి పాఠశాల రూపురేఖలు మారాయి. విద్యార్థులను సొంత పిల్లల మాదిరిగా చూసుకుంటున్నారు. వారికి క్రమశిక్షణ అలవరిచారు. మధ్యాహ్న భోజనంతో పాటు సమయపాలన విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారు. అటువంటి ఉపాధ్యాయుడి బదిలీ విషయంలో ప్రభుత్వం పునరాలోచించుకోవాలి.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా..ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇక్కడ విద్యాబోధన సాగుతోంది. ఎంతో మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఇక్కడకు వచ్చి చేరారు. డిజిటల్ బోధనతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన సాగుతోంది. మధ్యాహ్న భోజనంతో పాటు అన్నీ పక్కాగా అమలవుతున్నాయి. వీటన్నింటిలో శ్రీను మాస్టారు కృషి ఉంది. అందుకే ఆయన బదిలీ విషయంలో మినహాయింపు ఇవ్వాలి. ఎంఈవో దృష్టికి తీసుకెళ్లాం.

# నిరసనల హెూరు




**బెలగాం-నవభూమి:** పార్వతీపురం మ న్యం కలెక్టరేట్ సోమవారం నిరసనలతో హెూరెత్తింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యం లో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆ పార్టీ నాయకుడు ఎం.గోపాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని ఆరోపించారు. ఉపాధి కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలని, పని దినాలు పెంచాలని కోరారు.మక్కువ మండలం సీబిల్లి పెద్దవలసకు చెందిన దీసరి అప్పలస్వామి భూమి ని సాక్షి సంతకాల పేరుతో తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్న అదే గ్రామానికి చెందిన ఒక ఆసామిపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం నాయకుడు శ్రీనునాయుడు డిమాండ్ చేశారు. గిరిజనులు, రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.గిరిజనులు, దళితులు, పేదలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యం లో ఆందోళన చేపట్టారు. ముందుగా పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు.కూల్చివేసిన స్థలం ఆక్రమణే..పార్వతీపురం మండలం బంటువానివలస గ్రామంలో ఆదివారం ప్రభు త్వం ప్రహరీని కూల్చివేసి స్వాధీనం చేసుకున్న 11 సెంట్ల స్థలం మాజీ సర్పంచ్ ఆక్రమించిన స్థలమేనని, దీనిపై ఎటువంటి రాజకీయ కక్షలు లేవని ఆ గ్రామస్థులు తెలపా రు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జేసీకి వినతిపత్రం అందించారు. అనంతరం వారు విలేక ర్లతో మాట్లాడారు. గతంలో బంటువానివలసలో అడ్డాపు శిల మాజీ సర్పంచ్ భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపిం చారు. దీనిపై అనేక మార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. నిబంధనల ప్రకార మే అధికారులు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నా రని వారు స్పష్టంచేశారు. ఈ ఘటనను ఎమ్మెల్యే బోనెల విజయచంద్రపై నెట్టి బురద జల్లడం సమంజసం కాద న్నారు. అనంతరం జేసీ శోభికకు వినతిపత్రం ఇచ్చారు. అనేక భూ కబ్జాలకు పాల్పడిన మాజీ సర్పంచ్‌పై విచారణ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మర్రాపు పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.గిరిజన సమస్యలు పరిష్కరించండి.గిరిజ నులు సేకరించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని, గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్డ్‌లో చేర్చాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదుట గిరిజన ఉత్పత్తులు చేతపట్టి ధర్నా చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఆర్గనైజర్ ఊర్లక త్రినాథ్ మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువకు ఉద్యోగ వకాశాలు కల్పించాలని, రెవెన్యు సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేశారు. గిరిజన ఉత్పత్తులకు జీసీసీ ద్వారా మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. ఈ ధర్నాలో గిరిజన సంఘం నాయకులు తెల్లయ్య, ఎస్.చిన్నారావు, ఎల్లంగ, తవుడు, కన్నయ్య పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాల కేసులో చురుగ్గా దర్యాప్తు

**మార్టూరు-నవభూమి:**నిషేధ పేలుడు పదార్థాల వ్యాపారం కేసు దర్యాప్తు చురుగ్గా సాగుతోతోంది. మండలంలోని నాగరాజుపల్లికి చెందిన వైసీపీ నేత దాసం హనుమంతరావును ఆదివారం అరెస్ట్ చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో ఈ కేసులో మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి రెండు ప్రత్యేక పోలీసు బృందాలు వెళ్లగా, వారిలో ఒక పోలీసు బృందం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అందుకు సంబంధించి పోలీసులు ప్రత్యేకంగా నిఘాతో కేసులో పురోగతిని సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాకుండా నాగరాజుపల్లి సమీపంలోని గొడౌన్‌లో ఉన్న అక్రమ పేలుడు పదార్థాల నిల్వలు, వాటి బిల్లులు, రశీదులు విషయంలో పలు వ్యత్యాసాలు ఉండడంతో ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అదనపు సమాచారం మరింత విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఎప్పటి నుంచి వ్యాపారం చేస్తున్నారు, ఎవరెవరు సహకరిస్తున్నారు, ఇంకెవరైనా ఇలాంటి వ్యాపారాలు చేస్తున్నారా.. పేలుడు పదార్థాలను స్వార్థానికి వినియోగిస్తున్నారా అనే అంశంపై లోతైన విచారణ చేస్తున్నట్లు తెలిసింది. రెండుమూడు రోజుల్లో పూర్తిసమాచారం సేకరించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## చీరాల అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



**చీరాల-నవభూమి:** చీరాల ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చెప్పారు. మునిసిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(మీకోసం)లో వచ్చిన అర్జీల పరిష్కారంపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే స్వీకరించిన అర్జీలతో పాటు ప్రధానంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మునిసిపల్ పరిధిలో డ్రెయిన్‌లు, అంతర్గత రహదారులు, విద్యుత్ సమస్యలు, ముఖ్యంగా 31వ వార్డులోని ఆక్రమణలపై ప్రస్తావించారు. అలాగే గ్రామాల్లోని లిఫ్టిరిగేషన్‌కు సంబంధించి మరమ్మతులకు గురైన యంత్రాలు గు రించి మాట్లాడారు. తోటవారిపాలెం ఎత్తిపోతల పథకానికి రూ.20లక్షలు మంజూ రు, మిగిలిన ఎత్తిపోతలు, నీటి అవసరాలపై చర్చించారు. ఫిషింగ్ హార్బర్ స్థలం పునఃపరిశీలన, హ్యాండ్‌లూమ్ పార్కు, ఇసుక కొరత గురించి మాట్లాడారు. జగనన్న కాలనీలు అధ్వానంగా ఉన్నట్లు చె ప్పారు. కారంచేడు రైలు గేటువద్ద గేట సమస్యతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులుపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఒక్కో అంశంపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చ సాగించారు. తాగునీటికి సంబంధించి ఇప్పటికే మునిసిపాల్టీలో రూ.1.50కోట్ల నిధులు ఉన్నట్లు కమిషనర్ ద్వారా తెలుసుకున్నారు. పన్ను వసూళ్లలో మరో రూ.కోటి వరకు అవకాశం ఉంటుందని చెప్పడంతో సమస్యకు పరిష్కారం చూడాలని సూచించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గతంలో బీచ్ అభివృద్ధితో పాటు పట్టణంలో పలు పనులకు మొత్తంగా రూ.14కోట్లు అందిస్తామని చెప్పారు. సత్వరమే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జేసీ ప్రకర్‌జైన్, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ పాల్గొన్నారు.

## పెనుగొండ దశ తిరిగేనా..?

**పెనుగొండ-నవభూమి:**ఎనుగొండ పేరు చెబితే గుర్తిచ్చేది పశువుల సంత. జిల్లాలోనే ప్రసిద్ధి పొందిన సంతలో ఇతర జిల్లాల వారు కూడా అమ్మకాలు, కొనుగోలు చేసేవారు. హెూల్ మార్కెట్‌లో పరిసర ప్రాంత వ్యాపారులు సరుకులు తీసుకెళ్లి వ్యాపారం సాగించేవారు. దాదాపు 20 గ్రామాల వారికి పెనుగొండ వారపు సంత ప్రధానం. అంతే కాదు ఇక్కడ ఇనుప పెట్టెల తయారీ మినీ పరిశ్రమగా వర్ధిల్లింది. ప్రస్తుతం ఇదంతా గత వైభవంగా మిగిలింది. పాలకులు నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. కనీస సౌక ర్యాలు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమ యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు స్వయంగా అభివృద్ధిపై దృష్టి సారించడంతో పూర్వ వైభవం కళ్ల ముం దు ప్రత్యక్షమవుతుందని ప్రజలు భావిస్తున్నారు. గతనెల 27న ఉప ముఖ్యమంత్రి పేషీ అధికారులు గ్రామాభివృద్ధి సభ నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.డ్రెయినేజీ అస్తవ్యస్తం పెనుగొండలో సుమారు 40 వేల మంది జనాభా ఉన్నారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో ము రుగు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. డ్రెయినేజీ నీరు పంట కాలువ, నక్కల డ్రెయిన్‌లో చేరు తోంది. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.పెనుగొండమార్టేరు కాలువగట్టు రహదారి అధ్వానం గా మారింది. పంట తరలించడానికి వీలు లేకుండా పోయిందని రైతులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల విద్యార్థులకు మార్టేరు వైపు వెళ్లడానికి ఇది దగ్గరగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు జరిగితే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని, కాలుగట్టు రహదారి అభివృద్ధి చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.మరిన్ని సమస్యలు..గ్రామంలో ప్రభుత్వాసుపత్రిలో పూర్తి స్థాయి సేవలందక తణుకు, లేదా పాలకొల్లు వెళ్లాల్సివస్తోంది. కార్డియాలజిస్టు, ఆర్థోపెడిక్ వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

